సాక్షి
కృష్ణాజిల్లా
మంగళవారం। 7। మే। 2024

భవిష్యత్తుకు ఓటు వేద్దాం.. వైఎస్సార్ సీపీ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌ను చూపిస్తున్న సీఎం వైఎస్ జగన్, చిత్రంలో బందరు ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి



'గుర్తు'ంచుకోండి.. రెండు బటన్లు నొక్కాలి



బందరు నగరి.. జన ఝరి.. కృష్ణా జిల్లా బందరు రాజావారి సెంటర్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం



ఆత్మీయ ఆహ్వానం.. సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న పేర్నినాని, పెనమలూరు ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్

తూర్పు తీరంలో..
జన సునామీ

పోటెత్తిన ప్రజాభిమానం.. హోరెత్తిన జగన్నినాదం

- బందరులో సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారం
- జనంతో కిక్కిరిసిన ప్రధాన రహదారులు
- మధ్యాహ్నం నుంచే సభా ప్రాంగణానికి చేరిన కార్యకర్తలు
- సీఎం ప్రతి మాటను ఆసక్తిగా విన్న ప్రజలు.. ప్రశ్నలకు మంచి స్పందన

నీతి, నిజాయితీ ఇటువైపు.. అవినీతి, అక్రమం అటువైపు..
విలువలు, విశ్వసనీయత మనవైపు.. నియంతృత్వం, నిరంకుశత్వం అవతలి వైపు..
సమన్యాయం, సామాజిక స్పృహ ఒకవైపు.. దౌర్జన్యం, దమననీతి ఇంకోవైపు..
ఇచ్చిన మాట తప్పని తత్వం, దాతృత్వం జగన్‌వైపు.. అవకాశవాద రాజకీయం, అణచివేత ధోరణి మరోవైపు..
ఎన్నికల రణరంగంలో సైనికులు మీరే.. న్యాయ నిర్ణేతలు మీరే.. ఆలోచించండి.. ఆశీర్వదించండి..
అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం చారిత్రక నగరి మచిలీపట్నంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రజలను కోరారు. బందరు బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు ఈ ఐదేళ్ల కాలంలో చేపట్టిన సంస్కరణలు, అభివృద్ధి పనులను జ్ఞప్తికి తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సాక్షి, మచిలీపట్నం: 'మచిలీపట్నం.. సిద్ధమా!' అంటూ సీఎం జగన్ గొంతెత్తగానే.. 'జగనన్నా మేమంతా సిద్ధమే అంటూ బదులుగా సమాధానం ఇచ్చిన బందరు ప్రజలు.. జై జగన్.. జై జగన్.. సీఎం.. సీఎం అంటూ అరుపులు, కేకలతో హోరెత్తించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం కృష్ణా జిల్లా మచిలీపట్నంకు వచ్చారు. స్థానిక రాజావారి సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేల మంది తరలి వచ్చారు. జగన్ అభిమానులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎండను సైతం లెక్క చేయకుండా మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. సభా ప్రాంగణం నుంచి కోనేరు సెంటర్ వరకు రోడ్డు రెండు వైపులా కిటకిటలాడాయి. స్థలం చాలకపోవడంతో లింకు రోడ్లన్నీ జనమయం అయ్యాయి. జనం తమ అభిమాన నేత వైఎస్ జగన్‌ను చూసేందుకు మిద్దెలు ఎక్కారు. ప్రజాభిమానులతో కిక్కిరిసిన సాగరతీరం జనసంద్రమైంది.

బందరు బ్రాండ్.. కళ్లకు కట్టినట్లు..

తన ఐదేళ్ల పాలనలో మచిలీపట్నంలో జరిగిన అభివృద్ధిని సీఎం జగన్ వివరించారు. ప్రధాన ప్రాజెక్టులకు తాను మంజూరు చేసిన నిధుల వివరాలు, వాటి వల్ల కలిగే మంచి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా బందరు పోర్టు మచిలీపట్నంలో రూ.5,100 కోట్లతో వాయువేగంగా నిర్మాణం జరుగుతోందన్నారు. రూ.550 కోట్లను ఖర్చు చేసి బందరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మించడంతో మీ పిల్లలు ఇక్కడే వైద్య విద్యలో చేరారని, మత్స్యకారుల కోసం రూ.350 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మించి ఈ ప్రాంత అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధికి బాటలు వేసినట్లు చెప్పడంతో ప్రజలు ఎంతో ఆసక్తిగా విన్నారు.

భూ సమస్యలకు పరిష్కారం..

ఈ ప్రాంతంలో నెలకొన్న భూముల సమస్యను పరిష్కరించానని, అన్నింటికీ కూడా సొల్యూషన్ చూపింది మీ బిడ్డ.. మీ అన్న.. మీ తమ్ముడు.. మీ జగన్ అని సగర్వంగా చెబుతున్నానన్నారు. బందరు తీరప్రాంతంలోని 14 గ్రామాల్లో 30–40 ఏళ్లుగా పేద రైతులు ఆ భూములను అనుభవిస్తున్నారని, ఆ భూ హక్కు వారికి కల్పించే కార్యక్రమానికి సంబంధించిన ఫైల్‌ను చంద్రబాబు ఆపారన్నారు. వాటికి సంబంధించి రైతులకు మంచి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని, మళ్లీ తాను గెలిచి, ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మళ్లీ ఇదే బందరుకు వచ్చి ఆ భూములు మీ అందరికీ పంచిపెడతానని పేర్కొన్నారు.

చంద్రబాబు అబద్ధాలకోరు

కిరాణా దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారని చంద్రబాబు మరో దుష్ప్రచారానికి తెరలేపారని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కిరాణా దుకాణాల్లో గంజాయి అమ్ముతున్నారని దుర్మార్గమైన ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడుకి ఓటు అనే అస్త్రంతో గట్టిగా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.



అభివందనం.. సభా ప్రాంగణానికి చేరుకుంటున్న సీఎం వైఎస్ జగన్ వెంట కదిలొస్తున్న జన కెరటం



ఆదరించండి.. ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావుకు ఓటు వేయాలని కోరుతున్న సీఎం జగన్



గెలిపించండి.. బందరు ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కిట్టును ఆదరించాలని విజ్ఞప్తి చేస్తున్న సీఎం





జై జగన్.. సీఎంను చూసిన ఆనందంలో కేరింతలు కొడుతున్న అభిమానులు

మా నమ్మకం.. నువ్వే జగన్



మామయ్య కోసం.. భుజంపైకెక్కి జై కొడుతున్న చిన్నారి



నేనున్నా.. మహిళ సమస్యను వింటున్న సీఎం జగన్



పూల వర్షంతో ఘన స్వాగతం

సీఎం వైఎస్ జగన్‌కు బందరు గడ్డలో ఘన స్వాగతం లభించింది. సాయంత్రం 5గంటలకు మచిలీపట్నం చేరుకున్నారు. వేల మంది వైఎస్ జగన్ బస్సుకు ఎదురుగా నిలిచి జననేతను చేతులు పైకెత్తి పలుకరించారు. కొందరు షాపులు, మిద్దెలపైకి నుంచి సీఎం జగన్ బస్సుపై పూల వర్షం కురిపించారు.



సంఘీభావం.. సీఎం జగన్ ప్రసంగానికి ప్రతి స్పందిస్తున్న ప్రజానీకం

నినాదాలు.. కేరింతలు..

సీఎం జగన్ పర్యటన ఆద్యంతం నినాదాలు, కేరింతలతో సాగింది. సీఎం.. సీఎం.. జై జగన్.. మళ్లీ నువ్వే అంటూ కేకలు, ఈలలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. బందరు సభలో మాట్లాడినంత సేపు కేకలు, ఈలలతో దద్దరిల్లింది. తాను చేసిన మంచిని, చంద్రబాబు మోసాలను జగన్ వివరించారు. తాను అమలు చేసిన ఒక్కొక్క స్కీము, చేకూర్చిన లబ్ధిని వివరించడంతో మూడు సార్లు సీఎంగా ఉన్న చంద్రబాబు అమలు చేశారా అని అడిగారు. దీంతో సభకు వచ్చిన జనం రెండు చేతులు పైకెత్తి 'లేదు.. లేదు' అంటూ నినదించారు. సంక్షేమ పథకాలు ఆగిపోకుండా ఉండేందుకు, అభివృద్ధి మరింత చేసేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని జగన్ కోరగా.. అన్నా మళ్లీ నీవే వస్తావ్.. నిన్నే గెలిపిస్తామని సమాధానం చెప్పారు.

సభ గ్రాండ్ సక్సెస్..

మచిలీటప్నంలో ఏర్పాటు చేసిన సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయింది. వేలాది మంది ప్రజలు చేరుకోవడంతో బందరు వీధులు జనంతో కిక్కిరిశాయి. రహదారులు జనసంద్రమయ్యాయి. అభిమానులు, కార్యకర్తలు జగనన్న, వైఎస్సార్ సీపీ పాటలకు డ్యాన్సులు, ఈలలతో హోరెత్తించారు.



ఆసక్తిగా.. సీఎం ప్రసంగాన్ని శ్రద్ధగా వింటున్న జనాలు

క్లుప్తంగా

10 నుంచి కళాపీఠంలో వేసవి శిక్షణ తరగతులు

కూచిపూడి(మొవ్వ): నాట్యక్షేత్రం కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళాపీఠంలో మే 10వ తేదీ నుంచి వేసవి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు కళాపీఠం ప్రిన్సిపాల్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు. రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మీ ద రూ.3,500 డీడీ చెల్లించి ప్రవేశం పొందవచ్చునని ఈ మేరకు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రమేష్ నుంచి ఉత్తర్వులు అందినట్లు వెల్ల డించారు. పూర్తి వివరాలకు మొబైల్ నంబరు 94404 70753కి సంప్రదించాల్సిందిగా పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ దుర్మరణం



పెదన: రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన పెదన పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మురాల వెంకటేశ్వరరావు(34) ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఈయన గుడివాడ ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ఇంటి వద్ద సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహించి సోమవారం తెల్లవారుజామున గుడివాడ నుంచి మచిలీపట్నంకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. పెడన పరిధిలోని పల్లోటి స్కూలు సమీపంలోని పంటబోదెలో ద్విచక్ర వాహనంతో పాటు తీవ్రగాయాలతో వెంకటేశ్వరరావు చనిపోయి ఉన్నాడు. చాలాసేపటి తర్వాత అటుగా వెళ్తున్న వారు గుర్తించి పెడన పోలీ సులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలాన్ని పెడన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రప్రసాద్ పరిశీలించారు. మృతుడు వెంకటేశ్వరరావుకు భార్య రాజేశ్వరి, ఇద్దరు కుమార్తెలు. భార్య రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ టి.సూర్యశ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

ఘనంగా జాతీయ నృత్య కళా పోటీలు



గుడివాడటౌన్: స్థానిక బంటుమిల్లి రోడ్డులోని అలంకృత ఫంక్షన్ హాలులో శివజ్యోతి నృత్యాలయ నృత్య పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం జాతీయస్థాయి నృత్య పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 250 మంది పైబడి నృత్య కళాకారులు ఈ పోటీలో పాల్గొన్నారు. ప్రముఖ కళాకారిణి రేవతీ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో కళాకారులు పాల్గొన్నారని, ప్రతి ఒక్కరికీ పోటీలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని నిర్వాహకులు అన్నారు.

ఓటమి భయంతో టీడీపీ అరాచకాలు

- పెనమలూరులో పెట్రేగిపోతున్న పచ్చ మూకలు
- కవ్వింపులు, రెచ్చగొట్టే చర్యలతో శాంతి భద్రతలకు విఘాతం
- భయాందోళనలో పెనమలూరు ప్రజలు



ఉయ్యూరు సెంటరులో వైఎస్సార్‌సీపీ ప్రచార సమయంలో వెనుక రచ్చ చేస్తూ రెచ్చగొడుతున్న టీడీపీ శ్రేణులు

కంకిపాడు: వైఎస్సార్‌సీపీ శ్రేణులే లక్ష్యంగా కవ్వింపు, రెచ్చగొట్టే చర్యలకు పచ్చమూకలు తెగబడుతున్నాయి. ఇష్టానుసారంగా దాడులకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయి. ఎన్నికల ప్రచార సమయంలోనే టీడీపీ, మిత్ర కూటమి శ్రేణులు సృష్టిస్తున్న అరాచకం, అకృత్యాలకు పెనమలూరు నియోజకవర్గ ప్రజలు భీతిల్లిపోతున్నారు. ఎన్నికల వేళ నియోజకవర్గంలో టీడీపీ, మిత్ర కూటమి ఆగడాలకు హద్దూ అదుపూ లేకుండా పోతోంది. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ ఎన్నికల బరిలో ఉన్నారు. టీడీపీ నుంచి బోడె ప్రసాద్ పోటీ చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో జోగి రమేష్ అన్ని వర్గాలకూ చేరువ అయ్యారు. అన్ని వర్గాల ప్రజల నుంచి వైఎస్సార్‌సీపీకి విశేష ఆదరణ లభిస్తోంది. ప్రజాక్షేత్రంలో తిరస్కరణ అంకం మొదలు కావటంతో టీడీపీ, మిత్ర కూటమి తట్టుకోలేకపోతోంది. పింఛన్ల పంపిణీకి వలంటీర్లు దూరం కావటంతో గంగూరులో తొలి మరణం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన జోగి బాధితులకు అండగా నిలిచారు. దాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నించిన బోడె ప్రసాద్, ఆయన అనుచరగణానికి అక్కడి మహిళల నుంచి చేదు అనుభవం ఎదురైంది. సహించలేని టీడీపీ శ్రేణులు యనమలకుదురులో వైఎస్సార్‌సీపీ ప్రచార వాహనాలను ధ్వంసం చేశారు. ఉయ్యూరు మండలం ఆకునూరు గ్రామంలో టీడీపీ ప్రచారం సమయంలో అటుగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తను కవ్వించి, అతనిపై దాడికి దిగారు. గండిగుంట ప్రచారంలో టీడీపీ యువత కావాలని కార్లు, ద్విచక్రవాహనాల్లో ప్రచార ప్రాంతానికి చేరుకుని పార్టీ శ్రేణులను రెచ్చగొట్టే యత్నం చేశారు. విసిగి వేసారిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు వెంబడించేసరికి పలాయనం చిత్తగించారు. ఉయ్యూరు ప్రధాన సెంటరులో ప్రచారం సాగిస్తున్న వైఎస్సార్‌సీపీకి లభిస్తున్న ఆదరణ చూసి అటుగా వెళ్తున్న టీడీపీ, జనసేన శ్రేణులు కావాలని రచ్చ చేశాయి. పార్టీ శ్రేణులను కవ్వించి, దాడులకు సన్నద్ధమయ్యాయి. ప్రచారంలో ఉన్న మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ కార్యకర్తలకు అండగా నిలవటంతో టీడీపీ, జనసేన శ్రేణులు తోక ముడిచాయి. తాజాగా టీడీపీ కార్యకర్త గుమ్మడి కిరణ్ ఓ మహిళపై దాడి చేసిన ఘటన సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలో ఉంది.

దాడులు, అరాచకాలు తట్టుకోలేం

కొద్ది రోజులుగా నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న ఘటనలను చూసి ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇష్టానుసారంగా దాడులకు తెగబడుతూ, శాంతిభద్రతల సమస్యకు ఆజ్యం పోస్తుండటాన్ని ప్రజలు సహించలేకపోతున్నారు. సంక్షేమాన్ని అందిస్తూ, అభివృద్ధికి పునాదులు వేసే పార్టీకే తమ మద్దతు అంటూ ముక్తకంఠంతో చెబుతున్నారు.

ఆధారాలు లేని రూ.10లక్షల నగదు స్వాధీనం



గుంటుపల్లి చెక్‌పోస్ట్ వద్ద స్వాధీనం చేసుకున్న నగదు వివరాలు వెల్లడిస్తున్న సీఐ సత్యన్నారాయణ

ఇబ్రహీంపట్నం:ఎటువంటి ఆధారం లేకుండా కారులో తరలిస్తున్న రూ.10 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎం.సత్యన్నారాయణ తెలిపారు. పట్టుబడిన నగదుతో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. గుంటుపల్లి చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కంచికచర్లకు చెందిన కొమర నాగేంద్రబాబు అనే వ్యక్తి కారులో నుంచి దిగి బ్యాగుతో పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. బ్యాగులో రూ.10లక్షల నగదు ఉన్నట్లు గుర్తించారు. కారులో ఉన్న జొన్నాల రాంబాబు, పిడక అచ్యుతరామయ్యలను అదుపులోకి తీసుకుని విచారించారు. జొన్నాల రాంబాబు తన హౌసింగ్ లోన్ విజయవాడలో చెల్లించేందుకు నగదు తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. అయితే నగదుకు తగిన పత్రాలు ఏమీ లేకపోవడంతో స్వాధీనం చేసుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. ఎస్ఐ అనూష తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 11,190 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

7, 8 తేదీల్లో కూడా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

చిలకలపూడి(మచిలీపట్నం): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 11,190 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడో రోజైన సోమవారం పోలీస్, అత్యవసర విధుల్లో పనిచేస్తున్న సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇప్పటివరకు గన్నవరం నియోజకవర్గంలో 1104 మంది, గుడివాడ 1526, పెడన 1228, మచిలీపట్నం 2718, అవనిగడ్డ 1396, పామర్రు 1375, పెనమలూరు 1643 మంది ఆయా నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇంకా మిగిలిన వారు ఎవరైనా ఉంటే ఈ నెల 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు.

అంతర్‌జిల్లాలకు చెందిన వారికి మరో అవకాశం

ఇతర జిల్లాల్లో ఓటు ఉండి కృష్ణాజిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా సోమవారం జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని పాండురంగ మునిసిపల్ హైస్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతర్‌జిల్లాలకు చెందిన వారు ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారు 7వ తేదీన పాండురంగ హైస్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చు. కృష్ణాజిల్లాలో ఓటు ఉండి వివిధ కారణాల వల్ల ఫారం- 12 ఇవ్వని వారు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫారం- 12 సబ్మిట్ చేసి 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ తెలిపారు.

సంతోష్ హోండా లక్కీ డ్రాలో బహుమతులు అందజేత



విజేతకు బహుమతి అందజేస్తున్న సంతోష్ హోండా చైర్మన్

భవానీపురం(విజయవాడపశ్చిమ): నగరంలోని సంతోష్ హోండా పది సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంగా సోమవారం తమ షోరూమ్‌లో కస్టమర్లకు లక్కీ డ్రా నిర్వహించింది. సంతోష్ హోండా మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి శ్రీకాంత్, చైర్మన్ చుక్కపల్లి జగన్‌మోహన్ రావు విజేతలకు అద్భుతమైన అనేక బహుమతులను అందజేశారు.

ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో బంపర్ ప్రైజులుగా మారుతి ఆల్టో కారు, రిఫ్రిజిరేటర్, ఏసీ, ల్యాప్‌టాప్, టీవీ బహూకరించారు.

చంద్రబాబును నమ్మితే మళ్లీ మోసపోవడం ఖాయం

- సాధ్యం కాని హామీలతో టీడీపీ మేనిఫెస్టో
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి
- గుడివాడ రూరల్ మండలంలో ఎన్నికల ప్రచారంలో కొడాలి నాని



ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: చంద్రబాబును నమ్మితే ప్రజలు మరోసారి మోసపోవడం ఖాయమని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)అన్నారు. గుడివాడ రూరల్ మండలంలోని కల్వపూడి అగ్రహారం, పర్నాస, గుంటాకోడూరు, లింగవరం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి నాని సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నానికి ఆయా గ్రామాల్లో మహిళలు హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఉన్న దేవాలయాలు, చర్చిల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు కొడాలి నాని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మరో వారం రోజుల్లో కురుక్షేత్ర సంగ్రామం జరగబోతోందన్నారు. సాధ్యం కాని హామీలతో చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను తయారు చేసి ప్రజలను మోసం చేసేందుకు మరోసారి రెడీ అయ్యారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి రాష్ట్రంలో జరిగిందని ప్రజలకు గుర్తు చేశారు. లంచాలు లేని, వివక్ష లేని పాలన సీఎం జగన్ అందించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమ పాలన అందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని, మరోసారి ప్రజలందరూ సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని కొడాలి నాని కోరారు.

సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు గన్నవరం విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పీఈటీ మీరాసాహెబ్

గన్నవరం: స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు జాతీయ స్థాయిలో సౌత్ జోన్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రవీంద్రభవాని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల తోటపల్లిలో హెచ్‌సీఎల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి ఖోఖో ప్రతిభ పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన డి.నాగబాలాజీ, కె.వాసులను సెలక్టర్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. త్వరలో బెంగళూరులో జరగనున్న సౌత్ జోన్ పోటీల్లో వీరిరువురు రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు వివరించారు. వీరిరువురితో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు షేక్ మీరాసాహెబ్‌ను సీనియర్ పీఈటీ దనియాల నాగరాజు, ఉపాధ్యాయ బృందం అభినందించినట్లు తెలిపారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూములకు భద్రత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది సాయిరామ్

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిరామ్

విజయవాడస్పోర్ట్స్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ భూములకు అత్యంత భద్రత కల్పిస్తుందని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సాయిరామ్ అన్నారు. ఈ చట్టానికి గతంలో స్వాగతం పలికిన టీడీపీ నాయకులు ప్రస్తుతం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దుష్ప్రచారం చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. విజయవాడలోని కేశినేని భవన్‌లో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నాయకులు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయవాది సాయిరామ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 67 శాతం భూ వివాదాల కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో ఎందరో విదేశీ పారిశ్రామిక వేత్తలు కంపెనీలు స్థాపించేందుకు విముఖత చూపుతున్నారన్నారు. కోర్టుల్లో కేసులు త్వరగా తేలకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం నీతి అయోగ్ సూచనలతో ఈ చట్టాన్ని రూపొందించిందన్నారు. అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టినపుడు టీడీపీ నాయకుడు పయ్యావుల కేశవ్ సైతం ఈ చట్టాన్ని పొగిడారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్నికల తరుణంలో ప్రజలను తప్పుదోవ పట్టించి, ఓట్లు రాబట్టుకునేందుకు ఎల్లో మీడియాతో కలిసి చంద్రబాబు చేస్తున్న కుట్రలను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. గతంలో టీడీపీ నాయకులు ఆక్రమించిన ఇరిగేషన్, బీఫాం, దేవాలయ, ఇతర ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకే ఇప్పుడు ఈ చట్టంపై బురద జల్లుతున్నారన్నారు. ఈ చట్టంపై దుష్ప్రచారం చేస్తున్న చంద్రబాబునాయుడుపై సీబీసీఐడీ ట్యాంపరింగ్ ఆఫ్ ఎవిడెన్స్ కింద కేసు నమోదు చేసిందని, ఏ1గా చంద్రబాబుపై, ఏ2గా లోకేష్‌పై కేసు నమోదయిందన్నారు. సీబీసీఐడీ దర్యాప్తు తరువాత వీరిద్దరిపై చర్యలు తీసుకుంటారన్నారు. సమావేశంలో లీగల్‌సెల్ నాయకులు, న్యాయవాదులు నరహరశెట్టి శ్రీహరి, బసవరెడ్డి, పి.హెచ్.అబ్రహాంలింకన్, నరహరశెట్టి జ్యోతి, ఎం.విఠల్ పాల్గొన్నారు.

మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు



మహిళా కమిషన్ చైర్‌పర్సన్ లక్ష్మి

కంకిపాడు: మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి స్పష్టం చేశారు. కంకిపాడుకు చెందిన టీడీపీ కార్యకర్త గుమ్మడి కిరణ్ ఓ మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించటాన్ని మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో కమిషన్ చైర్‌పర్సన్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. టీడీపీ కార్యకర్త గుమ్మడి కిరణ్ మహిళపై దాడికి దిగటాన్ని సుమోటాగా స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని, పూర్తి వివరాలను వెల్లడించాలని జిల్లా ఎస్పీకి లేఖ రాశారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజకీయం పేరుతో టీడీపీ కార్యకర్తలు, నేతలు మహిళలపై అరాచకాలకు పాల్పడుతున్నారని, ఈ చర్యలపై ఉక్కుపాదం మోపాలని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. బాధిత మహిళ వివరాలను గోప్యంగా ఉంచి మహిళకు రక్షణ కల్పించాలని సూచించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం



దాత కుటుంబానికి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందిస్తున్న వేద పండితులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై గల శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ప్రతి రోజూ జరిగే నిత్యాన్నదాన పథకం నిమిత్తం విజయవాడ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీకి చెందిన అనుమంచి విజయలక్ష్మి, కుటుంబసభ్యులు రూ.1,11,116లను విరాళం ఇచ్చారు. సోమవారం ఇంద్రకీలాద్రి పైకి చేరుకున్నవారు ఆలయ అధికారులను కలిసి ఆ మొత్తానికి చెక్ అందజేశారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించగా, వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

వీసీపై వస్తున్న వదంతులను ఖండించిన సిబ్బంది

కోనేరుసెంటర్: కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి జి.జ్ఞానమణిపై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సోమవారం ఓ ప్రకటనలో ఖండించారు. విశ్వవిద్యాలయంలో పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, అందులో ఎటువంటి అవకతవకలకు తావు లేదని తెలిపారు. పరిశోధన విభాగంలో నిబంధనలకు అనుగుణంగానే పీహెచ్‌డీ ప్రవేశాలు, పరిశోధనా గ్రంథాల సమర్పణ, డిగ్రీ పట్టాల ప్రదానం జరుగుతుందని, భవన నిర్మాణాల కమిటీ సిఫార్సుల మేరకు ఇంజినీర్‌ల పర్యవేక్షణలోనే వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న దినసరి వేతన ఉద్యోగుల నియామకం సిఫార్సులకు ఆస్కారం లేకుండా అవసరం మేరకు మాత్రమే జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కొంతమంది ఉద్దేశపూర్వకంగా విశ్వవిద్యాలయ ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఉపకులపతిపై చేస్తున్న ఆరోపణలని, సోషల్ మీడియాలో ఆయనపై వస్తున్న అసత్య ప్రచారాలను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కృష్ణాజిల్లా రాజకీయాలకు గుండెకాయ గుడివాడ. ఒకప్పుడు ఉమ్మడి కృష్ణాజిల్లా రాజకీయం మొత్తం గుడివాడ నుంచే నడిచేది. కాంగ్రెస్ పార్టీలో గతంలో ఉన్న పిన్నమనేని, కావూరి గ్రూపులు రెండింటికీ కేంద్రం గుడివాడే. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు సొంత నియోజకవర్గం కూడా ఇదే. అంతటి ప్రాధాన్యమున్న గుడివాడలో వరుసగా నాలుగు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కొడాలి నాని ఐదోసారి రంగంలో ఉన్నారు. ఆయనతో రాజకీయాల్లో నూతనంగా ప్రవేశించిన ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.


భీమేశ్వరాలయం


గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం

నియోజకవర్గ ముఖచిత్రం గుడివాడ

నాటి గుడులువాడే
నేటి గుడివాడ

• ఒకప్పుడు కళింగ రాజు పాలన • రాష్ట్రంలోనే గుడివాడకు ప్రత్యేక స్థానం

గుడివాడరూరల్: ఒకప్పుడు కళింగ రాజు పాలనలో 'గుడివాడ' ఆంధ్రనగరం పేరుతో ప్రసిద్ధి చెందింది. రాజ్య విస్తరణలో భాగంగా అశోకుడు, కళింగరాజుపై దండెత్తి ఓడించాడు. అప్పటి వరకు కళింగ రాజు పాలనలో ఉన్న ఆంధ్ర ప్రజలు, యుద్ధం గెలిచిన అశోక చక్రవర్తిని రాజుగా అంగీకరించారు. పరిపాలించే కాలంలో ఆంధ్ర నగరాలు మూడు పదులు ఉన్నాయి. కృష్ణాతీరంలో అశోకుని కాలానికి ఎన్నో బౌద్ధ కేంద్రాలు ప్రసిద్ధి చెందాయి. ఆ కాలంలో కృష్ణానదికి ఇరువైపులా ఉన్న గ్రామాలన్నీ బౌద్ధ క్షేత్రాలే. అమరావతి, భట్టిప్రోలు, నాగార్జునకొండ, జగ్గయ్యపేట, బోడపాడు, చందోలుతో పాటు గుడివాడ కూడా బౌద్ధ కేంద్రంగా గుర్తింపు పొందింది. కృష్ణానది తీరంలో బౌద్ధ స్థూపాలను నిర్మించేందుకు, బౌద్ధ మతం ప్రచారం పొందటానికి అశోకుడే కారణం. బుద్ధుని అస్తికలను నిక్షిప్తం చేసి మహా చైత్యాలుగా మార్చాడు. చైత్యం అంటే చితికి సంబంధించిన ఎముకలను నిక్షిప్తం చేసిన స్థూపం. 1984లో రీ అనే పరిశోధకుడు, దాక్షిణాత్య బౌద్ధ శిల్పాలు-భట్టిప్రోలు, ఘంటసాల, గుడివాడ పురాతన స్థూపాలు అన్న నివేదిక సమర్పించాడని, ఆ నివేదికను పుణేలో నార్ల వారు చదివానని చెప్పగా తెలిసింది. అందులో గుడివాడ 'దీపాల దిబ్బ'లో దొరికిన విదేశీ నాణేలు, బౌద్ధ క్షేత్ర ప్రాచీనతను తెలియజేస్తుంది.

గుడివాడకు ఆ పేరెలా వచ్చిందంటే..

గుడివాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో కూడా దేవస్థానాలు అధికంగా ఉండటంతో పూర్వం గుడులువాడగా ఉన్న ప్రాంతం ప్రస్తుతం గుడివాడగా రూపాంతరం చెందింది. పట్టణంలో బంటుమిల్లిరోడ్‌లో వేంచేసియున్న భీమేశ్వరాలయం(పెదశివాలయం), అయ్యప్పస్వామి ఆలయం, మెయిన్‌రోడ్‌లో విఘ్నేశరస్వామి ఆలయం, ఏలూరురోడ్ చిన్నకార్ల స్టాండ్ సమీపంలో చిన్న శివాలయం, జగన్నాథపురంలో కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి. ముబారక్ సెంటర్‌లో బౌద్ధస్థూపం, చర్చిలు, మసీదులు ఉన్నాయి. గుడివాడ మండలం మోటూరులో శ్రీకోదండరామలయం(అపర భద్రాద్రి), చిన ఎరుకపాడులో ఉన్న శ్రీఅష్టలక్ష్మీ అమ్మవారి ఆలయాలతో పాటు మరికొన్ని ఆలయాలు కూడా ఉన్నాయి.



గుడివాడ రైల్వేస్టేషన్

విద్యా సౌకర్యాలు

- ఏఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావుతో స్థాపితం)
- వీకేఆర్, వీఎన్‌బీ పాలిటెక్నిక్ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల
- గురురాజు ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల (1945లో స్థాపితం దక్షిణ భారతదేశంలో ప్రథమ హోమియోపతి వైద్య కళాశాల)
- కొండపల్లి లాలిరెడ్డి మహిళా కళాశాల
- ఏజీకే మున్సిపల్ హైస్కూల్, ఆంధ్ర నలందా మున్సిపల్ హైస్కూల్, ఎస్పీఎస్ మున్సిపల్ హైస్కూల్, ఓల్డ్ టౌన్ హైస్కూల్, గరల్స్ హైస్కూల్‌తో పాటు ప్రభుత్వ పాఠశాలలు అనేకం ఉన్నాయి.
- ప్రభుత్వ ఐటీఐ కళాశాలతో పాటు ప్రైవేట్ కేకేఆర్స్ గౌతమ్, విశ్వభారతి విద్యాసంస్థలతో పాటు అనేక కళాశాలలు, పాఠశాలలు ఉన్నాయి.

గుడివాడ నియోజకవర్గ హద్దులు

తూర్పు	: ముదినేపల్లి కైకలూరు
పడమర	: పెదపారుపూడి,పామర్రు
ఉత్తరం	: హనుమాన్ జంక్షన్ గన్నవరం
దక్షిణం	: గూడూరు పెడన



రవాణా సౌకర్యాలు

గుడివాడ పట్టణం నుంచి దగ్గర, దూర ప్రాంతాలకు అన్ని బస్సులు, రైలు రవాణా సౌకర్యాలు ఉన్నాయి. గుడివాడ ప్రాంతం నుంచి భీమవరం, రాజోలు, నర్సాపురం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్, మచిలీపట్నంతో పాటు తెలుగు రాష్ట్రాలలో దాదాపు అన్ని ప్రాంతాలకు బస్సు, రైలు సదుపాయాలు ఉన్నా యి. పట్టణం నుంచి 37 కిలో మీటర్ల దూరంలో గన్నవరం వద్ద విమానాశ్రయం ఉంది. అదేవిధంగా గుడివాడ రైల్వే జంక్షన్. విజయవాడ-గుడివాడ-భీమవరం-నరసాపురం. గుడివాడ-మచిలీపట్నం. గుడివాడ నుంచి రైలు మార్గం ద్వారా పెద్ద తిరుపతి, విశాఖపట్నం, ముంబయి, షిర్డీ, హౌరా, పూరి, భిలాస్‌పూర్, భువనేశ్వర్, విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు, ఎర్నాకుళం, టాటానగర్, చెన్నై వరకు రైలు మార్గం ఉంది.

గుడివాడ నియోజకవర్గ స్వరూపం

గుడివాడ నియోజకవర్గం గతంలో పామర్రు, పెదపారుపూడి, గుడివాడ మండలాలతో ఉండగా నియోజకవర్గ పునర్విభజన గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ మండలాలు కలిపారు. పామర్రు, పెదపారుపూడి మండలాలు పామర్రు నియోజకవర్గంగా ఏర్పాటైంది.

రాజకీయ పోరు

గుడివాడ నియోజకవర్గ ప్రజలు గతంలో ఒక పార్టీకి ఎప్పుడూ పట్టం కట్టలేదు. కమ్యూనిస్ట్ పార్టీల అభ్యర్థులుగా ఎమ్మెల్యేగా ఎన్నికల్లో గెలుపొందారు. 1952లో జరిగిన మొదటి ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా పోటీ చేసిన గంజి రామారావు కాంగ్రెస్ అభ్యర్థిపై 4,533ఓట్ల మెజార్టీతో విజయం సాధించి గుడివాడకు మొదటి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1953లో కూడా సీపీఐ అభ్యర్థి కాట్రగడ్డ రాజగోపాలరావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1955లో కాంగ్రెస్ అభ్యర్థి వేముల కూ ర్మయ్య ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1962లో సీపీఐ అభ్యర్థి గంజి రామారావు రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1967లో ఎంకే దేవి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1972, 1978 రెండు పర్యాయాలు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కఠారి సత్యనారాయణ గెలుపొందారు. 1983, 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించి గుడివాడ నుంచి ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు ఎన్నికయ్యారు. పోటీ చేసిన రెండు చోట్ల గెలవడంతో గుడివాడను వదిలి పెట్టగా 1985 ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రావి శోభనాద్రిచౌదరి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కఠారి ఈశ్వర్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా కూడా పని చేశారు. 1994లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన రావి శోభనాద్రిచౌదరి మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో టీడీపీ అభ్యర్థిగా రావి తనయుడు హరిగోపాల్ విజయం సాధించి ప్రమాణస్వీకారానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. ఈ పరిణామాల్లో 2000లో జరిగిన ఉప ఎన్నిక ల్లో రావి రెండో కుమారుడు రావి వెంకటేశ్వరరావు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2004, 2009 ఎన్నికల్లో రెండుపర్యాయాలు టీడీపీ అభ్యర్థిగా కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పోటీ చేసి విజయం సాధించారు. మారిన రాజకీయ పరిణామాల్లో భాగంగా టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి వచ్చిన కొడాలి నాని 2014, 2019ల్లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించి టీడీపీ కంచుకోటను బద్దలు కొట్టారు. 2019లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా రెండోసారి విజయం సాధించిన అనంతరం రెండున్నర సంవత్సరాలు రాష్ట్ర పౌర సరఫరాలశాఖమంత్రిగా సేవలందించారు. 2024 ఎన్నికల్లో సైతం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా కొడాలి నాని బరిలో ఉండగా.. టీడీపీ నుంచి వెనిగండ్ల రాము పోటీ పడుతున్నారు.

ఓటర్ల వివరాలు

1952 సంవత్సరంలో 84,510 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం గుడివాడ నియోజకవర్గం మొత్తం 2,04, 271 మంది ఓటర్లు ఉన్నారు.

ప్రధాన పంటలు

గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో వరి, మినుము పంటలను రైతులు అధికంగా పండిస్తారు. సార్వా సీజన్‌లో వరి, రబీ సీజన్‌లో మినుము సాగు చేస్తారు. గుడివాడ మండలంలో 19 వేల ఎకరాలు, గుడ్లవల్లేరు మండలంలో 30 వేల ఎకరాల్లో వరి, మినుము పంటలను పండిస్తుంటారు. నందివాడ మండలంలో 80 శాతం ఆక్వా సాగు చేస్తుంటారు. చేపలు, రొయ్యల సాగును ఆక్వా రైతులు చేస్తారు. మిగిలిన 20 శాతం 2,500 ఎకరాల వ్యవసాయ భూములు ఉండటంతో రైతులు వరి, మినుము పండిస్తుంటారు.

ఓటర్ల వివరాలు

గుడివాడ నియోజకవర్గంలో మొత్తం 2,04,271

పురుషులు	మహిళా ఓటర్లు	ఇతరులు
97,710	1,06,550	11 మంది



గుడివాడ నియోజకవర్గంలో జూన్ 2019నుంచి ఇప్పటి వరకు వివిధ పథకాలతో లబ్ధి

పథకం	లబ్ధిదారులు	లబ్ధి
వైఎస్సార్ పెన్షన్ కానుక	34,141	రూ.235.64కోట్లు
జగనన్న అమ్మఒడి	42,463	రూ.97.32కోట్లు
వైఎస్సార్ చేయూత	30,385	రూ.128.84కోట్లు
వైఎస్సార్ ఆసరా	80,866	రూ.127.49కోట్లు
వైఎస్సార్ రైతుభరోసా	13,439	రూ.48.34కోట్లు
ఇంటి నిర్మాణానికి(నేరుగా చెల్లింపు)	7,544	రూ.98.67కోట్లు
వైఎస్సార్ సున్నావడ్డీ(ఏఏ)	30,466	రూ.46.50కోట్లు
ఉచిత పంటల బీమా	4,584	రూ.3.70కోట్లు
వైఎస్సార్ కాపునేస్తం	3,736	రూ.8.60కోట్లు
జగనన్న విద్యాదీవెన	14,689	రూ.51.65కోట్లు
జగనన్న వసతి దీవెన	14,949	రూ.35.49కోట్లు
వైఎస్సార్ నేతన్న నేస్తం	82	రూ.32.86లక్షలు
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	1,319	రూ.2.61కోట్లు
వైఎస్సార్ బీమా	659	రూ.8.19కోట్లు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	5,481	రూ.5.41కోట్లు
వైఎస్సార్ వాహన మిత్ర	3,022	రూ.5.48కోట్లు
సున్నావడ్డీ పంట రుణాలు	9,076	రూ.3.57కోట్లు
జగనన్న చేదోడు	2,449	రూ.2.41కోట్లు
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	6,329	రూ.28.77కోట్లు
తెల్లరేషన్ కార్డుదారులకు కోవిడ్‌సాయం	1,26,807	రూ.36.11కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	3,689	రూ.21.05కోట్లు
వైఎస్సార్ మత్స్యకార భరోసా	55	రూ.9.20లక్షలు
అగ్రిగోల్డ్	1,202	రూ.1.03కోట్లు
వైఎస్సార్ లానేస్తం	81	రూ.48.30లక్షలు
వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా	186	రూ.3.22కోట్లు
అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్లకు సాయం	128	రూ.44.01లక్షలు
మొత్తం	4,37,827	రూ.1,001.43కోట్లు

నాన్ డీబీటీ పథకాల లబ్ధి

పథకం	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
జగనన్న తోడు	3,606	రూ.4.04 కోట్లు
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	9,752	రూ.20.17 కోట్లు
జగనన్న గోరుముద్ద	1,1377	రూ.10.70 కోట్లు
జగనన్న విద్యాకానుక	11,386	రూ.8.02 కోట్లు
ఇళ్ల స్థలాలు, భూసేకరణ	1,27,468	రూ.467.97 కోట్లు (పరిహారం చెల్లింపు)
మొత్తం	1,63,589	రూ.510.9 కోట్లు

గుడివాడ అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీల వివరాలు (2004 నుంచి)

పార్టీ	అభ్యర్థులు	ఓట్లు
2004 ఎన్నికలు		
టీడీపీ	కొడాలి నాని	57,845
కాంగ్రెస్	కఠారి ఈశ్వర్‌కుమార్	48,981
మెజార్టీ		8,864
మొత్తం పోలైన ఓట్లు	109,988 (69.61శాతం)	
2009 ఎన్నికలు		
టీడీపీ	కొడాలి నాని	68,034
కాంగ్రెస్	పిన్నమనేని వెంకటేశ్వరరావు	50,404
పీఆర్పీ	రావి వెంకటేశ్వరరావు	28,328
మెజార్టీ		17,630
మొత్తం పోలైన ఓట్లు:	147,866 (81.89శాతం)	
2014 ఎన్నికలు		
వైఎస్సార్ సీపీ	కొడాలి నాని	81,298
టీడీపీ	రావి వెంకటేశ్వరరావు	69,761
మెజార్టీ		11,537
మొత్తం పోలైన ఓట్లు: 1,58,428 (80.29శాతం)		
2019 ఎన్నికలు		
వైఎస్సార్ సీపీ	కొడాలి నాని	89,833
టీడీపీ	దేవినేని అవినాష్	70,354
నోటా		3,285
మెజార్టీ		19,479
మొత్తం పోలైన ఓట్లు: 1,67,902 (80.6శాతం)		

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి
కేంద్ర ఎన్నికల పరిశీలకుడు నరహరసింగ్ బంగర్



పెనమలూరు: ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల పరిశీలకుడు నరహరసింగ్ బంగర్ అన్నారు. ఆయన పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్యాలెట్ ఓటింగ్‌కు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిశీలకుడు మాట్లాడుతూ ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు సమకూర్చాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఓటర్లు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ఓలు ఎం.వెంకటేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు బాపులపాడులో వంశీ ప్రచారం

హనుమాన్‌జంక్షన్ రూరల్: మండల కేంద్రమైన బాపులపాడు, వీరవల్లి గ్రామాల్లో గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, జేసీఎస్ మండల కన్వీనర్ ఆవిర్నేని శేషగిరిరావు తెలిపారు. ఉదయం 6 గంటలకు వీరవల్లి, నారాయణపురం, శోభనాద్రిపురం, కోడూరుపాడు గ్రామాల్లో .. ఉదయం 10 గంటలకు బాపులపాడులో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని తెలిపారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు

గన్నవరం/హనుమాన్‌జంక్షన్ రూరల్/గుడ్లవల్లేరు: వైఎస్సార్ సీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. అన్ని నియోజకవర్గాల్లో నుంచి టీడీపీ, కాంగ్రెస్, జనసేన తదితర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారు. కుల, మత, రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండేందుకే తాము పార్టీలో చేరుతున్నట్లు వారు చెబుతున్నారు.

గన్నవరం అభ్యర్థి వంశీ ఆధ్వర్యంలో..

బాపులపాడు మండలం రంగన్నగూడెంకు చెందిన మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు కె.ఝాన్సీ రాణి నేతృత్వంలో తెలుగు యువత నాయకుడు కోమర్తి సాయిరాంతో పాటు టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 80 మంది మహిళలు వైఎస్సార్ సీపీలో చేరారు. గన్నవరం మండలం గొల్లనపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. అలాగే గన్నవరం మండలంలోని కేసరపల్లి బాబు జగ్జీవన్‌రామ్‌నగర్‌కు చెందిన 40 మంది కాంగ్రెస్, టీడీపీ నేతలు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి వల్లభనేని వంశీ వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, సర్పంచి చేబ్రోలు లక్ష్మీమానిక, పార్టీ నేతలు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్, టీడీపీ నేతలు


జనసేన నాయకులకు వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న కొడాలి నాని

గుడివాడలో మరో 50 మంది..

గుడివాడ రూరల్ మండలంలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన సమక్షంలో గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు జనసేన పార్టీకి చెందిన నాయకులు 50 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పి ఆయన ఆహ్వానించారు. ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, శ్రీ కొండలమ్మ ఆలయ చైర్మన్ శేషం గోపి, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, ఎంపీటీసీ సభ్యుడు దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులతో టీడీపీ ప్రచారం

కంకిపాడు: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని టీడీపీ, మిత్ర కూటమి యథేచ్ఛగా ఉల్లంఘిస్తోంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓటర్లకి అందించే స్లిప్పుల్లోనూ టీడీపీ, మిత్ర కూటమి అడ్డగోలు ప్రచారాన్ని సాగిస్తోంది. ఎన్నికల నిబంధనావళి మేరకు అధికారులు ముద్రించిన ఓటరు స్లిప్పులే ఓటర్లకు చేరాలి. అలాంటిది టీడీపీ, జనసేన కూటమి కోడ్ ఉల్లంఘించి నియోజకవర్గం వ్యాప్తంగా ఓటర్లకు ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తోంది. దీంతో పాటుగా దీర్ఘసుమంగళీభవ అంటూ బొట్టు బిళ్లల అట్ట అంటించి ప్రచార కరపత్రాలను అందిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తోంది.


కూటమి అభ్యర్థుల ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులు


జననీరాజనం.. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం ఘంటసాల మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షో ఉత్సవంలా సాగింది. మండుటెండని లెక్కచేయకుండా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. – అవనిగడ్డ

ప్రచార పర్వం


మీరే స్ఫూర్తి.. గుడివాడ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కొడాలి నాని విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం గుడివాడ రూరల్ మండలంలోని కల్వపూడిలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళి అర్పించారు. – గుడివాడ రూరల్


ప్రజా దీవెన.. పెడన వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఉప్పాల రాము తరఫున జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సోమవారం బంటుమిల్లి మండలంలోని ఆముదాలపల్లిలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. మహిళలు ఎదురేగి ఆహ్వానం పలికారు. – బంటుమిల్లి